
TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 226 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ శుక్రవారం.13.03.2026 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD




## ప్రపంచానికే వైద్య సేవలు అందించాలి

మణికొండ : అమృత్ తెలంగాణ:విద్య, వైద్యం, వ్యవసాయానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రపంచానికి వైద్య సదుపాయం అందించే కేంద్రంగా మన రాష్ట్రం అభివృద్ధి చెందుతోందని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా 40 శాతం మందుల ఉత్పత్తి రాష్ట్రంలోనే జరుగుతోందని అన్నారు. కరోనా విపత్కర పరిస్థితుల్లోనూ ప్రపంచవ్యాప్తంగా నాలుగు కోవిడ్ టీకాలు ఉత్పత్తి అయితే అందులో మూడు టీకాలు మన రాష్ట్రంలోనే ఉత్పత్తి చేశామని తెలిపారు. ప్రయివేట్ ఆస్పత్రుల్లో వైద్యులు మానవతా దృక్పథంతో వైద్య సేవలు అందించాలని పిలుపునిచ్చారు.

వైద్యులు, వైద్య సిబ్బంది ప్రవర్తన ద్వారా కూడా రోగి ఎంతో ఉపశమనం పొందుతాడని అన్నారు. రాష్ట్రంలో మహిళలు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తయారు కావాలని, అప్పుడే ఆయా కుటుంబాలు పుష్టిగా ఉంటాయని సూచించారు. గురువారం రంగారెడ్డి జిల్లా నానక్‌రామ్‌గూడలోని ఫైనాన్స్ డిస్ట్రిక్ట్ పరిధిలో మెడికవర్ ఆస్పత్రి 25వ బ్రాంచ్‌ను వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు నవీన్‌యాదవ్ రఘువీర్ రెడ్డి, మెడికవర్ ఆస్పత్రి చైర్మెన్ అనిల్ కృష్ణతో కలిసి సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సీఎం ప్రసంగించారు. మెడికవర్ ఆస్పత్రి 2014లో ప్రారంభమై 12 ఏండ్లుగా ఉత్తమ సేవలు అందించడం వల్లనే దేశస్థాయిలో ప్రత్యేక గుర్తింపు లభించిందని అన్నారు. మానవత్వంతో కూడిన వైద్య సదుపాయం అందించినప్పుడే రోగులు సంతృప్తి చెందుతారని తెలిపారు.

550 బెడ్లు, 18 ఆపరేషన్ థియేటర్లతో ఆస్పత్రి ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఫార్మా ఇండస్ట్రీలో హైదరాబాద్‌కు ప్రత్యేక స్థానం ఉందన్నారు. ప్రపంచవ్యాప్తంగా మందుల ఉత్పత్తిలో మన రాష్ట్రానికి 40 శాతం వాటా ఉ ందన్నారు. వైద్య రంగంలో సమూల మార్పులు తీసుకొచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. విద్యార్థులకు పౌష్టికాహారం ఇచ్చేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద ప్రయివేట్ వైద్యులు కూడా




ప్రభుత్వ ఆస్పత్రిలో ఏడాదిలో కనీసం ఒక నెల పనిచేయాలని అన్నారు. అప్పుడే వైద్యులపై ప్రజలకు నమ్మకం కలుగుతుందని తెలిపారు. హైదరాబాద్ దేశంలో ప్రముఖ హెల్త్‌కేర్ హబ్‌గా అభివృద్ధి చెందుతోందన్నారు. అత్యాధునిక వైద్య సాంకేతికతతో కూడిన ఆస్పత్రుల స్థాపన ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు.వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్య రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి కట్టుబడి ఉందన్నారు. ఇటువంటి ఆధునిక వైద్య సదుపాయాలు ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించడంలో ఎంతో సహాయపడతాయని తెలిపారు. మెడికవర్ ఆస్పత్రుల ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ జి. అనిల్ కృష్ణ మాట్లాడుతూ.. హైదరాబాద్ ప్రజలకు ప్రపంచ స్థాయి వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ ఆస్పత్రిని ప్రారంభించామని చెప్పారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా. ఎ. శరత్ రెడ్డి మాట్లాడుతూ.. 640-స్లైస్ సీటీ స్కాన్, వేగవంతమైన హార్ట్ స్కానింగ్ వంటి ఆధునిక సాంకేతికతలతో ఖచ్చితమైన నిర్ధారణ చేసి రోగులకు సమయానికి చికిత్స అందించొచ్చని తెలిపారు.

## ఎలక్ట్రిక్ బస్సుల ముసుగులో ఆర్టీసీని ప్రయివేటీకరించే కుట్ర

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్ర ప్రజలకు నిరంతరం సేవలందిస్తున్న ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అసెంబ్లీ వేదికగా ప్రభుత్వాన్ని నిలదీస్తానని బీఆర్ఎస్ఎల్పీ ఉపనేత, మాజీమంత్రి తన్నీరు హరీశ్‌రావు స్పష్టం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లో టీజీఎస్ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) నాయకులు ఆయన్ను కలిసి, ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్మికుల పక్షాన నిలబడి, వారి సమస్యలను సభ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హరీశ్‌రావు హామీ ఇచ్చారు. ఒకవైపు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి సంస్థను కాపాడుకోవాలని కార్మికులు పోరాడుతున్నారని అన్నారు.

కానీ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మాత్రం ఒక్కొక్క విభాగాన్ని ప్రయివేటీకరించేందుకు కుట్రలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాలుష్య నియంత్రణ పేరుతో ఎలక్ట్రిక్ బస్సుల తయారీని కార్పొరేట్ శక్తులకు అప్పగించి, వారికే సబ్సిడీలు ఇస్తూ ఆర్టీసీని నిర్వీర్యం చేస్తున్నదని అన్నారు. ప్రయివేట్ కంపెనీలతో ఏకంగా రెండు వేల బస్సుల సరఫరాకు రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకున్నదని వివరించారు. ఎలక్ట్రిక్ బస్సుల ముసుగులో ఆర్టీసీని ప్రయివేట్ వ్యక్తులకు ధారాదత్తం చేయడానికి కాంగ్రెస్ సర్కార్ కంకణం కట్టుకున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రం నుంచి వచ్చే సబ్సిడీలను నేరుగా ఆర్టీసీకే ఇప్పించి, సంస్థ సొంతంగా బస్సులు కొనుగోలు చేసుకునేలా పథకంలో సవరణలు చేయాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు.

జీరో టికెట్ అమలు కోసం ప్రతినెలా రూ.350 కోట్లు చెల్లిస్తామంటూ ప్రభుత్వం చెప్పిందని గుర్తు చేశారు. ఇపుడు అరకొర నిధులు చెల్లించి చేతులు దులుపుకోవడం శోచనీయమని విమర్శించారు. గత రెండేండ్లుగా ఈ పథకానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించాల్సిన బకాయిల భారాన్ని ఆర్టీసీపైనే మోపడం వల్ల సంస్థ ఆర్థికంగా కుదేలవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టీసీ ఉద్యోగులకు ఇప్పటికీ రెండు పీఆర్సీలు పెండింగ్‌లో ఉన్నాయనీ, 2025 పీఆర్సీ సైతం అమలుకు




నోచుకోకపోవడంతో కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రిటైర్డ్ అయిన ఉద్యోగులు క్రెడిట్ కో ఆపరేటివ్ సొసైటీలో దాచుకున్న పొదుపు మొత్తాలకు కాంగ్రెస్ ప్రభుత్వం 23 నెలలుగా వడ్డీ చెల్లించడం లేని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఉచిత ప్రయాణం పథకం సజావుగా సాగుతోందని డబ్బా కొట్టుకుంటున్న ప్రభుత్వం రద్దీకి సరిపడా కొత్త బస్సులు కొనడంలో, సిబ్బందిని నియమించడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. సిబ్బంది కొరతతో ఉన్న కార్మికులపై తీవ్ర పని భారం పడుతోందనీ, ఆ ఒత్తిడి వల్ల కార్మికులు తీవ్రమైన అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని వివరించారు. ఆర్టీసీ కార్మికుల సంక్షేమం, వారి హక్కుల పరిరక్షణ కోసం బీఆర్ఎస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. రూ.2,804 కోట్ల బకాయిలను తక్షణమే విడుదల చేసి ప్రభుత్వం చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి కోరారు. ప్రయివేటీకరణ ఆలోచనను విరమించుకోవాలనీ, కార్మికుల సమస్యలను రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో బలంగా బీఆర్ఎస్ పక్షాన వినిపిస్తామని అన్నారు.

## 'అల్లు సినిమాస్'ని ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి



అమృత్ తెలంగాణ: కోకాపేటలోని 'అల్లు సినిమాస్' మల్టీప్లెక్స్‌ను సీఎం రేవంత్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. ఇది ఆసియాలోనే అతి పెద్ద మల్టీప్లెక్స్ కావడం విశేషం. ఈ సందర్భంగా 'అల్లు సినిమాస్' లోని ఏర్పాట్లను అల్లు అరవింద్, అల్లు అర్జున్ సీఎంకు వివరించారు. అనంతరం డాల్బీ స్క్రీన్‌లో ప్రదర్శించిన పలు ప్రచార చిత్రాలను సీఎం వీక్షించారు. అల్లు సినిమాస్‌లో నాలుగు స్క్రీన్లు ఉండగా, స్క్రీన్1లో డాల్బీ విజన్ సౌలభ్యం ఉంది. ఉగాది పండగ సందర్భంగా ఈ మల్టీప్లెక్స్‌లో సినిమాల ప్రదర్శన ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, 'దేశంలో సినిమాకు గొప్ప పేరు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్న అల్లు కుటుంబాన్ని అభినందిస్తున్నాను. సాంకేతికంగా సినిమా అత్యంత వేగంగా ముందుకు వెళ్తోంది. 'బహుబలి, కల్కి, అరుంధతి, ఆర్ ఆర్ ఆర్' లాంటి సినిమాలు అత్యున్నత సాంకేతిక విలువలతో వచ్చాయి. సినిమా సమాజాన్ని ప్రభావితం చేస్తుంది. సినిమాను పరిశ్రమగా గుర్తించి మా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుంది. ఐటీ, ఫార్మాతో పాటు సినిమా పరిశ్రమను గొప్ప స్థాయికి తీసుకు వెళ్తాం.

తెలుగు సినిమాకు కోలీవుడ్, శాండిల్ వుడ్, బాలీవుడ్ పోటీ కాదు. హాలీవుడ్ సినిమాలు ఇక్కడ చిత్రీకరించాలి. మన సినిమాలు హాలీవుడ్‌కి వెళ్ళాలి. కృష్ణానగర్ నుంచి గొప్ప సినిమాలు తీసే అనేక మంది సాంకేతిక నిపుణులు, కళాకారులు వస్తున్నారు. సినిమా పరిశ్రమ పెరగడానికి మా ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుంది' అని తెలిపారు.

## కవిత ఇంటికి సీబీఐ అధికారులు




హైదరాబాద్: అమృత్ తెలంగాణ: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఇంటికి సీబీఐ అధికారులు వచ్చారు. ఢిల్లీ మద్యం కేసులో సీబీఐ అభియోగాలు నిరాధారంగా ఉన్నాయని ఇటీవల రౌజ్ అవెన్యూ కోర్టు తీర్పు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ తీర్పుపై దర్యాప్తు సంస్థ సీబీఐ హైకోర్టులో అప్పీల్ చేసింది. ఈ నేపథ్యంలో హైకోర్టు సమన్లు ఇచ్చేందుకు అధికారులు కవిత ఇంటికి చేరుకున్నారు. అయితే అధికారులు వెళ్లిన సమయంలో ఆమె అక్కడ అందుబాటులో లేరు. దీంతో సీబీఐ అధికారులు ఆ నోటీసులను ఆమె భర్త అనిల్ కుమార్‌కు అందజేశారు.

## మూసీపై ముందుకే



హైదరాబాద్ : అమృత్ తెలంగాణ:మూసీ పునరుజ్జీవనంపై ముందు కెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. మూడు దశల్లో చేపట్టనున్న ఈ ప్రాజెక్ట్ మొదటి దశ పనులకు సంబంధించి డీటేయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డీపీఆర్)ను మూసీ రివర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎంఆర్‌డీ సీఎల్) సిద్ధం చేసింది. ఉస్మాన్ సాగర్ నుంచి బాపుఘాట్ వరకు 9.5, హిమాయత్ సాగర్ నుంచి బాపూఘాట్ వరకు 11.5 కలిపి మొత్తం 21 కిలోమీటర్ల పనులకు రూ.7 వేల కోట్లు అవసరమవుతాయని అంచనా వేశారు. ఇందులో రూ.4,100 కోట్లు ఏషియా డెవలప్‌మెంట్ బ్యాంక్ (ఏడీబీ) రుణంగా అందజేయనుంది. మిగతా మొత్తాన్ని ఇతర మార్గాల ద్వారా సేకరించాలని నిర్ణయించారు. ప్రతి పక్షాల అభ్యంతరాలు, బాధితుల ఆందోళనలను నివృత్తి చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం నేడు హైదరాబాద్‌లో అత్యున్నత సమావేశాన్ని ఏర్పాటు చేసింది. మూసీ పునరుజ్జీవనంపై ప్రభుత్వ ఆలోచనలు, చేపట్టే ప్రణాళికలు, హైదరాబాద్ నగర అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా స్వయంగా వెల్లడించనున్నారు.

## రాష్ట్రంలో డొమెస్టిక్ సిలిండర్లకు కొరత లేదు: మంత్రి ఉత్తమ్



హైదరాబాద్ : అమృత్ తెలంగాణ:రాష్ట్రంలో డొమెస్టిక్ గ్యాస్‌కు కొరత లేదని.. దీనిపై ప్రజలు ఆందోళన చెందొద్దని మంత్రి ఉత్తమ్ కుమార్ తెలిపారు. కమర్షియల్ సిలిండర్ల సరఫరాలో ఇబ్బందులు ఉన్నాయన్నారు. హోటల్ పరిశ్రమకు రా+ అవసరాలు తీర్చడం పెద్ద సమస్య అని పేర్కొన్నారు. రేపు గ్యాస్ కంపెనీలతో సమావేశమై పరిస్థితిపై ఆరా తీసి తగిన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. సిలిండర్లు బ్లాక్ చేస్తే ఏజెన్సీలను రద్దు చేస్తామని మంత్రి హెచ్చరించారు.

# ప్రత్యేక ప్రణాళికలను అమలు చేద్దాం, ప్రగతిని సాధిద్దాం: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

## అట్టహాసంగా సాగిన ప్రజాప్రతినిధుల అవగాహన సదస్సు.



జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రతినిధులను ఉద్దేశించి మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్




: సమావేశానికి హాజరైన ఎమ్మెల్యేలు




విద్యార్థినిలకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి కలెక్టర్ అభిలాష అభినవ్



డిఆర్డిఓ విజయలక్ష్మితో ప్రజా ప్రతినిధులు



సమావేశంలో మున్సిపల్ చైర్మన్ అప్పల కావ్య గణేష్ చక్రవర్తి

నిర్మల్ జిల్లా మార్చ్ 12 అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లాకేంద్రంలో "ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని అమలుచేసి గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ప్రగతిని సాధిద్దామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. గురువారం, నిర్మల్ పట్టణంలోని తిరుమల గార్డెన్స్ లో, ఇటీవలి ఎన్నికైన గ్రామ సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లకు అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, నిర్మల్, ముధోల్, ఖానాపూర్ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, పవార్ రామారావు పటేల్, వెడ్మ బొజ్జు పటేల్ లతో కలిసి పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి, తెలంగాణ రాష్ట్ర గీతం ఆలాపన చేసి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. పలువురు చిన్నారులచే ప్రదర్శింపబడిన సంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. వీరికి కలెక్టర్, ఎమ్మెల్యే లు జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు పరుస్తున్న పథకాలు, కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరాలనే ఉద్దేశంతో 99 రోజుల ప్రత్యేక ప్రణాళికను ప్రారంభించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ప్రజలంతా పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. ప్రత్యేక ప్రణాళికలో భాగంగా జిల్లాలో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి ప్రజల్లో ఉన్న అనారోగ్య సమస్యలను తీర్చేందుకు కృషి చేస్తామన్నారు. ప్రజా ప్రతినిధులందరికీ పంచాయతీరాజ్ మున్సిపల్ చట్టాలపై అవగాహన ఉండాలని తెలిపారు. ప్రజా ప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు.

ప్రజా ప్రతినిధులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలి: నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి.

ప్రజా ప్రతినిధులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని నిర్మల్ శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి తెలిపారు. ప్రజా ప్రతినిధులుగా ప్రజలకు సేవ చేసే అవకాశం లభించడం గొప్ప విషయం అని, నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు అంతా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, పరిష్కరించే విధంగా కృషి చేయాలని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజాప్రతినిధులు అధికారులతో కలిసి కృషి చేయాలని. అధికారులు పెండింగ్లో ఉన్న ఫైల్స్ అన్నింటిని 99 రోజుల ప్రణాళికలో భాగంగా పుష్కరించాలని తెలిపారు.

అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి: ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్.

ప్రజా సంక్షేమానికై, అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ అన్నారు. ఇటీవలి స్థానిక సంస్థల్లో ఎన్నికైన వారిలో ఎక్కువ శాతం యువత ఉన్నారని. వీరంతా ఉత్సాహంగా ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ పథకాల అమలులో కృషి చేయాలని ఆయన తెలిపారు.

గ్రామాల అభివృద్ధిలో సర్పంచులదే ముఖ్యపాత్ర: ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్.

ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధిలో సర్పంచులదే కీలకపాత్ర అని తెలిపారు. ప్రజా ప్రతినిధులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య అనుసంధానకర్తనులుగా వ్యవహరించాలని పేర్కొన్నారు. ఎప్పటికప్పుడు గ్రామసభలు నిర్వహిస్తూ, గ్రామంలోని సమస్యలను తెరుసుకొని పరిష్కరించాలని తెలిపారు. ప్రజా ప్రతినిధులకు ఇటువంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం ద్వారా, వారికి పరిపాలన జ్ఞానం పెరుగుతుందని పేర్కొన్నారు. జిల్లాకు నిధులు తీసుకురావడంలో తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

అనంతరం పెంబి ఆస్పిరేషన్ బ్లాక్ ను అభివృద్ధి పథంలో నడిపిన ప్రజాప్రతినిధులను, సన్మానించి అభినందించారు. అధికారులు ప్రజల విలువైన భాగస్వామ్యంతోనే పెంబి ఆస్పిరేషన్ నుంచి నుంచి ఇన్స్పిరేషన్ వైపు పయనించిందని కొనియాడారు రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలలో అద్భుత ప్రగతి కనబరిచి పథకాలు సాధించిన క్రీడాకారులకు జ్ఞాపికలు అందించి, సన్మానించారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల గురించి అధికారులు ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం శాఖల వారీగా సర్పంచులు ప్రజాప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాధానం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, నిర్మల్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లు అప్పాల కావ్య, అప్పాల గణేష్ చక్రవర్తి, భైంసా మున్సిపల్ చైర్మన్ మున్సిపల్ దత్తాత్రి, జిల్లా గ్రంథాల సంస్థ చైర్మెన్ సయ్యద్ అర్జుమంద్ అలీ, డిఎల్ఎస్ఎ సెక్రటరీ రాధిక, సర్పంచ్ లు, మున్సిపల్ కౌన్సిలర్ లు, ఇతర ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రూ. 91లక్షలతో రాంపూర్ గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి.





శిలాఫలకాన్ని ఓపెన్ చేస్తున్న నిర్మల్ శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి దృశ్యం

అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ నర్సాపూర్ మండలం రాంపూర్ గ్రామంలో రూ. 91 లక్షలతో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఇందులో రూ.20 లక్షలతో రెండు S.H.G (VO) భవనాల నిర్మాణానికి, రూ.20 లక్షలతో రెండు S.H.G (VO) వర్కింగ్ షెడ్ ల నిర్మాణానికి, రూ.36 లక్షలతో మూడు అంగన్వాడీ భవనాల నిర్మాణానికి, రూ.10లక్షలతో ప్రైమరీ స్కూల్ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి,రూ.5 లక్షలతో మున్నూరుకాపు సంఘభవన నిర్మాణానికి మహేశ్వర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో రైతులు, ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రావులరాంనాథ్, మండల అధ్యక్షులు నరేందర్, గ్రామ సర్పంచ్ ప్రవీణ్, నాయకులు అర్జున్,మహిపాల్, శ్రీకాంత్ రెడ్డి, నారాయణ తో పాటు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్లు కాలిపోయిన కుటుంబాలను ఓదార్చి ఆర్థిక సహాయం చేసిన బలరాం జాదవ్



బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న జాదవ్ బలరాం



స్థలన్ని పరిశీలిస్తున్న జాదవ్ బలరాం

అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ నేరడిగొండ మండలం బోరిగామ గ్రామంలో ప్రమాదవశాత్తు 5 ఇండ్లు కాలిపోయి బూడిద అయ్యాయి. ఈ విషయం తెలిసిన వెంటనే రాష్ట్ర ఆధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ బోరిగామ గ్రామానికి వెళ్లి ఆ కుటుంబాలను ఓదార్చి 10000 వేలు ఆర్థిక సహాయం ను అందించి కాలిపోవడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు

# బాధిత కుటుంబాలను ఆదుకుంటాం, జిల్లా ఇంచార్జి మంత్రి తో మాట్లాడి అందరికీ ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేయిస్తా: ఆడే గజేందర్

## స్థానిక ఎంపీడీవో, రెవెన్యూ అధికారులతో కలిసి సంఘటన వివరాలు తెలుసుకున్న ఆడే గజేందర్

## బాధిత కుటుంబాలకు తక్షణ సహాయం కింద నిత్యవసర సరుకులు పంపుతానని తెలిపారు



ఇల్లు కాలిపోయిన స్థలాన్ని పరిశీలిస్తున్న ఆడే గజేందర్



బాధితులకు అండగా ఉంటానని తెలియజేస్తున్న ఆడే గజేందర్ దృశ్యం

అమృత్ తెలంగాణ ఇచ్చోడా న్యూస్ నేరడిగొండ మండలంలోని బోరిగం గ్రామంలో జరిగిన అగ్ని ప్రమాదంలో నాలుగు ఇళ్లు మరియు రెండు కొట్టంలు పూర్తిగా కాలిపోవడంతో గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. విషయం తెలుసుకున్న బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ వెంటనే గ్రామానికి చేరుకుని స్థానిక సర్పంచ్ వినేష్ తో కలిసి బాధిత కుటుంబాలను పరామర్శించారు ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ అగ్ని ప్రమాదంలో ఇళ్లు కోల్పోయిన కుటుంబాలను ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు. బాధితుల పరిస్థితిని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వారికి తక్షణ సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే ఇల్లు కోల్పోయిన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా కొత్త ఇళు మంజూరు చేయించేందుకు జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు తో మాట్లాడి మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు గ్రామస్థులు కూడా బాధిత కుటుంబాలకు అవసరమైన సహాయం అందించాలని ఆడే గజేందర్ కోరారు గ్రామ సర్పంచ్ రాథోడ్ వినీష్,గ్రామ నాయకుడు పవర్ మున్నా మహారాజ్, రాథోడ్ మోహన్,రాథోడ్ మదన్ సింగ్, పవర్ సోవన్,రాథోడ్ పూల్ సింగ్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి, యండి సద్దాం,జాదవ్ పవన్,రాథోడ్ సందీప్,రాథోడ్ గులాబ్ సింగ్, రాథోడ్ సాయి గ్రామస్తులు ఉన్నారు

# బోథ్‌లో ఇఫ్తార్ విందుకు ముఖ్యఅతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్





ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఆడే గజేందర్ దృశ్యం

రంజాన్ మాసం అనేది శాంతి, సహనం, సేవాభావానికి ప్రతీక. సమాజంలో సోదరభావం, ఐక్యత పెంపొందించే పవిత్రమైన మాసం రంజాన్ – ఆడే గజేందర్ బోథ్ పట్టణ కేంద్రంలోని జామా మసీదులో బోథ్ సర్పంచ్ కుర్మే అన్నపూర్ణ మహేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ ముస్లిం సోదరులతో కలిసి ఉపవాస విరమణ చేసి, వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు

ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ రంజాన్ మాసం పవిత్రత, శాంతికి ప్రతీక అని అన్నారు. ఉపవాస దీక్ష ద్వారా మానవత్వం, సేవాభావం పెంపొందుతాయని తెలిపారు. సమాజంలో అన్ని మతాల ప్రజలు పరస్పర గౌరవంతో, ఐక్యంగా జీవించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు మతభేదాలు లేకుండా ప్రతి ఒక్కరూ పరస్పరం గౌరవించుకుంటూ

సామరస్యంగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు వారి ప్రార్థనలు దేశం మరియు రాష్ట్రానికి శాంతి, సౌభాగ్యం తీసుకురావాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు, పార్టీ నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

# టైరు పేలి డీసీఎం వ్యాన్ బోల్తా.. ఇద్దరు మృతి

హైదరాబాద్: అమృత్ తెలంగాణ: నిర్మల్ జిల్లా కొండాపూర్ గ్రామ శివారులో జాతీయ రహదారిపై టైరు పేలి డీసీఎం వ్యాన్ బోల్తా పడటంతో ఇద్దరు మృతి చెందగా పలువురికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఆదిలాబాద్ జిల్లా సిరికొండ మండలం సోన్ పల్లి గ్రామానికి చెందిన సుమారు 20 మంది ఆర్మూర్‌లో జరిగే పెళ్లికి హాజరయ్యేందుకు గురువారం ఉదయం ఐచర్ వాహనంలో బయలుదేరారు. వాహనం కొండాపూర్ గ్రామ సమీపానికి చేరుకోగానే ముందు టైరు ఒక్కసారిగా పేలడంతో వాహనం అదుపుతప్పి బోల్తా పడింది.



ఈ ఘటనలో ఇద్దరు మృతి చెందగా 15 మందికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతులను బరడే లక్ష్మణ్ (45), తులసీదాస్ (38) గా గుర్తించారు. క్షతగాత్రుల్లో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.

## మల్లాపూర్ మండల కేంద్రంలో కళ్యాణ లక్ష్మి - షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన కోరుట్ల ఎంఎల్ఏ కల్వకుంట్ల సంజయ్ .





మల్లాపూర్ అమృత్ తెలంగాణ మార్చి 12, మల్లాపూర్ మండలం ఎంపీడీవో కార్యాలయంలో పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు 35,04,060 (ముప్పై ఐదు లక్షల నాలుగు వేల అరవై రూపాయలు) విలువ గల 35 కల్యాణలక్ష్మి,షాది ముబారక్ చెక్కులను కోరుట్ల ఎంఎల్ఏ కల్వకుంట్ల సంజయ్ అందచేశారు ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ రైతుబంధు,రైతు భీమా వంటి పథకాలు తెలంగాణలో వ్యవసాయ స్థిరీకరణకు తోడ్పడిందని కళ్యాణలక్ష్మి,షాదిముబారక్ వంటి ఎన్నో పథకాలు పేదల కుటుంబాల్లో ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక భారం తగ్గిస్తుందని వేల కుటుంబాలు లబ్ధిపొందాయని ఇది తెలంగాణ తొలి ముఖ్యమంత్రి

కేసీఆర్ ఘనతేనని రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారుల తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక':జిల్లా కలెక్టర్ రాజర్షిషా




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రాజర్షిషా



హాజరైన ప్రజాప్రతినిధులు అధికారులు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : జిల్లాలో "ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక" లో భాగంగా 99 రోజుల ప్రత్యేక కార్యాచరణను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. గురువారం స్థానిక రెవెన్యూ గార్డెన్ లో ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సర్పంచ్లు, మున్సిపల్ కౌన్సిల్ సభ్యుల శిక్షణ కార్యక్రమంలో ఆదిలాబాదు, బోథ్ ఎమ్మెల్యేలు పాయల శంకర్, అనిల్ జాదవ్ తో కలిసి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి ప్రసంగించారు

ముందుగా జిల్లాలో 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా వైద్యారోగ్య శాఖ, వ్యవసాయ శాఖ (రైతు భరోసా, రుణమాఫీ), విద్యాశాఖ (అమ్మ ఆదర్శ పాఠశాల), ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖల ద్వారా చేపడుతున్న కార్యకలాపాలు, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రతా కార్యక్రమం, అటవీ శాఖ ద్వారా పర్యావరణ పరిరక్షణపై సంబంధిత, ఇతర శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ.. జిల్లాలో "ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక" లో భాగంగా 99 రోజుల ప్రత్యేక కార్యాచరణను విజయవంతం చేయాలని, ఈ ప్రత్యేక కార్యక్రమం మార్చి 6న ప్రారంభమై జూన్ 12 వరకు కొనసాగుతుందని అన్నారు. జూన్ 2వ తేదీన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని, గ్రామ, వార్డు స్థాయిలో పండుగ వాతావరణంలో కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 2వ తేదీన అన్ని గ్రామాల్లో గ్రామ సభలు, వార్డుల్లో వార్డు సభలు నిర్వహించి, అభివృద్ధి పనులపై సమీక్ష జరపాలని ఆదేశించారు. ప్రణాళికలో భాగంగా

మార్చి 6 నుండి 15 వరకు పరిశుభ్రతలో భాగంగా గ్రామాల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో పారిశుధ్య పనులు, పెండింగ్ ఫైళ్ల క్లియరెన్స్.

ఏప్రిల్ 6 నుండి 11 వరకు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రైవ్.

మే 4 నుండి 9 వరకు రైతు సంక్షేమంలో భాగంగా వ్యవసాయం, రెవెన్యూ, నీటి పారుదల శాఖల సమన్వయంతో కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమం, ఇందిరమ్మ ఇళ్లు, ఆరు గ్యారంటీల అమలుపై దృష్టి, పిల్లల రక్షణ 'డ్రగ్స్ కు నో' ప్రచారం, విద్య, యువత-క్రీడలు, మహిళా సాధికారత, పర్యావరణ పరిరక్షణ వంటివి అమలు చేయడం జరుగుతుందని వివరించారు. కొత్తగా ఎన్నికైన వార్డు కౌన్సిలర్లకు ఇది మొదటి శిక్షణ అని, సర్పంచులు, కౌన్సిలర్లు సమన్వయంతో పని చేసి జిల్లాను రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలపాలని కోరారు.

ఆదిలాబాదు శాసన సభ్యులు పాయల శంకర్ మాట్లాడుతూ, సంక్షేమ, అభివృద్ధి పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేయడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని అన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించడంలో సర్పంచ్‌లు, కౌన్సిలర్లు కీలక పాత్ర పోషించాలని సూచించారు.

బోథ్ శాసన సభ్యులు అనిల్ జాదవ్ మాట్లాడుతూ, ప్రజా ప్రతినిధులు అభివృద్ధి, సంక్షేమ పథకాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, నిత్యం ప్రజల్లో ఉండి ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని, మనం చేసిన పనుల ఆధారంగానే ప్రజలు భవిష్యత్తులో మనల్ని ఎన్నుకుంటారని తెలిపారు.

అనంతరం రైతులకు ఉచితంగా అందించేందుకు 500 రూపాయల విలువగల ఐదు రకాల కూరగాయల విత్తనాల కిట్ ను కలెక్టర్, ఎమ్మెల్యేలు, ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష, డిఆర్డీఓ రవీందర్, డిపిఓ రమేష్, అదనపు ఎస్పీలు సురేందర్ రావు, మౌనిక, మున్సిపల్ వైస్ చైర్మన్ రోహిత్, జిల్లా ఉద్యానవన అధికారి నర్సయ్య, మున్సిపల్ కమిషనర్ రాజు, సర్పంచ్ లు, మున్సిపల్ వార్డుల కౌన్సిలర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జనగణన-2027 జిల్లా, ఛార్జ్ స్థాయి అధికారుల శిక్షణా కార్యక్రమంపై కలెక్టర్ సమీక్ష




మాట్లాడుతున్న అదిలాబాద్ జిల్లా కలెక్టర్ పక్కన ఐ టి డి ఏ పి ఓ



అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ 'హౌస్‌లిస్టింగ్, హౌసింగ్ సెన్సస్' ప్రక్రియ పారదర్శకంగా, ఖచ్చితత్వంతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ? 'జనగణన-2027'లో భాగంగా 'హౌస్‌లిస్టింగ్, హౌసింగ్ సెన్సస్' ప్రక్రియపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, హెచ్.ఎల్.బి క్రియేటర్ అప్లికేషన్ వినియోగం, పటాల తయారీ, సెల్ఫ్ ఎన్యూమరేషన్ వంటి కీలక అంశాలపై అధికారులకు అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతి ఎన్యూమరేషన్ బ్లాక్ పరిధిని స్పష్టంగా గుర్తించి, సరిహద్దులను నిర్ణయించడంలో హెచ్.ఎల్.బి క్రియేటర్ వెబ్ మ్యాపింగ్ అప్లికేషన్‌ను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. ముఖ్యంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వార్డుల విభజన, స్లమ్ ఏరియాల గుర్తింపు, జియో-ట్యాగింగ్ ప్రక్రియను నిశితంగా చేపట్టాలన్నారు. రెవెన్యూ గ్రామాలు, పట్టణ వార్డులే ప్రాథమిక యూనిట్లుగా ఈ గణన జరుగుతుందని స్పష్టం చేశారు. డిజిటల్ జనగణనలో భాగంగా ప్రవేశపెట్టిన 'సెల్ఫ్ ఎన్యూమరేషన్' (స్వయం గణన) విధానంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఇంటి యజమానులు తమ సమాచారాన్ని ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా స్వయంగా నమోదు చేసుకునేందుకు వీలుగా 15 రోజుల పాటు పోర్టల్ అందుబాటులో ఉంటుందని తెలిపారు. ప్రజలు నమోదు చేసిన సమాచారాన్ని ఎన్యూమరేటర్లు క్షేత్రస్థాయిలో పరిశీలించి, ధృవీకరిస్తారని వివరించారు. ఈ ప్రక్రియ అంతా పారదర్శకంగా, ఖచ్చితత్వంతో పూర్తి చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఐటిడిఎ పీఓ యువరాజ్ మర్మాట్, కలెక్టరేట్ పర్యవేక్షకురాలు పంచాపూల, తహశీల్దార్లు, ఎంపీడీవోలు,ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

## ఉత్తమ గాయనిగా లింగంపల్లి శ్రావణికి అవార్డు

జన్నారం దండేపల్లి :అమృత్ తెలంగాణ: దండేపల్లి మండల కేంద్రంలోని"పద్మశాలి భవనం"ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని...వివిధ రంగాలలో నిష్ణాతులైన వారికీ అవార్డ్స్ అందించడం జరిగింది,ఈ కార్యక్రమంలో గత 15 సంవత్సరాలనుండి అలాగే తెలంగాణ మలిదశ ఉద్యమంలో ధూందాం"కళాకారిణిగా మొదలుకొని ఇప్పుడు కూడా తన ఆటా-పాటల ద్వారా వివిధ ప్రభుత్వ-ప్రైవేట్ శాఖలో కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఉత్తమ గాయనిగా లింగంపల్లి శ్రావణికి అవార్డు అందిచారు. కొల్లూరి రవికుమార్ నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా జాతీయ అధ్యక్షురాలు బండ శంకరి ఉపాధ్యక్షులు మామిడిపెల్లి బానయ్య, కొంకటి లక్ష్మినారాయణ, నేరుగట్ల రాజలింగు, ఉప్పులేటి తదితరులు పాల్గొన్నారు.




## పెళ్లికి కుటుంబ సమేతంగా హాజరైన బోరంచు శ్రీకాంత్ రెడ్డి



నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి కుటుంబ సభ్యులతో దృశ్యం


అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ నిర్మల్ పట్టణంలోని మున్నూరుకాపు కన్వెన్షన్ హాల్ లో జరిగిన కిసాన్ కాంగ్రెస్ ఆదిలాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు తడిసెన వెంకట్ రెడ్డి మనుమరాలు స్నిగ్ధ రెడ్డి - శరత్ రెడ్డివివాహానికి తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి హాజరవ్వడం జరిగింది. తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్, తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు సుంకెట అన్వేష్ రెడ్డి, సీనియర్ నాయకులు వేణుగోపాల చారి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఎంబడి రాజేశ్వర్, మాజీ టిపిసిసి ప్రధాన కార్యదర్శి గంద్రత్ సుజాత, కిసాన్ కాంగ్రెస్ ఆదిలాబాద్ ఎఆజిల్లా అధ్యక్షులు మల్లేష్ తో కలిసి నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. కార్యక్రమంలో పొచ్చన్న, వెంకటి, రాజేశ్వర్ తదితరులు ఉన్నారు.



## యువ ఆవిష్కర్తలకు ప్రోత్సాహం...

### ఆదిలాబాద్‌లో 'ఇన్నోవేషన్ పంచాయత్' నిర్వహణజిల్లా కలెక్టర్ రాజర్షి షా

జిల్లాలోని యువ ఆవిష్కర్తలు, విద్యార్థులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తల వినూత్న ఆలోచనలను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు పనిచేస్తున్న తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదీన శనివారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఉదయం 10 గంటలకు 'ఇన్నోవేషన్ పంచాయత్' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమం ద్వారా ఆదిలాబాద్, కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలకు చెందిన యువత, విద్యార్థులు, ఆవిష్కర్తలు తమ వినూత్న ఆలోచనలను నిపుణుల ముందుంచి మార్గదర్శకత్వం పొందే అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర రాజధానికి దూరంగా ఉన్న జిల్లాలలో కూడా ప్రతిభావంతులైన యువతకు సమాన అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. స్థానిక సమస్యలకు సృజనాత్మక పరిష్కారాలను సూచించే ఆలోచనలు ఉన్న వారు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఆవిష్కరణలను వెలికితీయడంలో తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే వారికి రాష్ట్ర స్థాయి నిపుణుల నుండి ప్రత్యక్ష మార్గదర్శనం లభిస్తుందని తెలిపారు. తమ ఆలోచనల ఆచరణ సాధ్యతపై నిపుణుల ద్వారా ఐడియా వ్యాలిడేషన్ పొందే అవకాశం ఉంటుందని చెప్పారు. అలాగే ప్రోటోటైప్ తయారీ, స్టార్టప్ అభివృద్ధి, వ్యాపార విస్తరణకు అవసరమైన సాంకేతిక, ఆర్థిక మార్గదర్శనం అందిస్తారని వివరించారు. ప్రభుత్వ పథకాలు, ఇంక్యుబేషన్ సెంటర్లు, స్టార్టప్ మద్దతు వ్యవస్థలతో అనుసంధానం చేసే అవకాశమూ కల్పిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనాలనుకునే వారు పోస్టర్‌లో ఇచ్చిన QR కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా లేదా అధికారిక వెబ్‌సైట్‌లో ముందస్తుగా నమోదు చేసుకోవాలని తెలిపారు. ముందుగా నమోదు చేసుకున్న వారికి ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు. జిల్లాలోని యువత, విద్యార్థులు, ఆవిష్కర్తలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ వినూత్న ఆలోచనలను వాస్తవ రూపంలోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.




## సిరికొండ గ్రామంలో గత ఫిబ్రవరి 12వ తారీకున ప్రారంభమైన క్రికెట్ క్రీడ టోర్నమెంట్ పోటీలు ఈరోజు మార్చి 12.వ తేదీన ముగించడం జరిగినది



అమృత్ తెలంగాణ అదిలాబాద్ గ్రామీణ న్యూస్ జోగు ఫౌండేషన్ ఆధ్వర్యమున ఆదిలాబాద్ రూరల్ మండలంలో అంకోలి గ్రామపంచాయతీ పరిధిలోని సిరికొండ గ్రామంలో గత ఫిబ్రవరి 12వ తారీకున ప్రారంభమైన క్రికెట్ క్రీడ టోర్నమెంట్ పోటీలు ఈరోజు మార్చి 12.వ తేదీన ముగించడం జరిగినది ఇందులో దాదాపు 60 టీములు పాల్గొనడం జరిగినది ఈ యొక్క క్రీడల నిర్వహణ కొరకై గౌరవ శ్రీ మాజీ మంత్రివర్యులు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జోగు రామన్న గారి సహకారంతో నిర్వహించినారు ఇందులో గెలుపొందిన (1.వ.బహుమతి గౌరవ శ్రీ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారు 20000 రూపాయలు రూప్సింగ్ తాండ టీంకు) అందించడం జరిగింది రెండవ మూడవ నాలుగవ బహుమతులు గౌరవ శ్రీ జోగు రామన్న గారు అందించడంజరిగింది (2.వ. బహుమతి 15000 వేల రూపాయలుతంతోలి టీం) (3.వ బహుమతి 10000 వేల రూపాయలులోకారి టీం) (4.వ బహుమతి(5000 వేల రూపాయలు సాలెగూడా టీం) లకు ఆదిలాబాద్ మండల రూరల్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు జుఇ.ఎంపీపీ గంద్రత్ రమేష్ జుఇ చావీజ చైర్మన్ ఢ వైస్ చైర్మన్ మెట్టు ప్రహల్లాధ్ అప్కమ్ గంగయ్య జుఇ. డిసిసిబి డైరెక్టర్ మేస్రం పరమేశ్వర్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఇజ్జగిరి నారాయణజుఇ. ఎంపీటీసీ కనక రమణ కిరణ్ చంటిబాపు ఎర్రం నర్సింగరావు వినోద్ సిరికొండ గ్రామ పటేల్ గారు మరియు గ్రామ యువకులు గ్రామస్తులు పాల్గొని బహుమతులు అందించడం తదితరులు జరిగినది

# ధైర్యంగా ఉండండి అండగా ఉంటా

**ఇండ్లు కోల్పోయిన వారందరికీ ఇండ్లు మంజూరు చేసే బాధ్యత నాది**

**పూర్తిగా ఇండ్లు కాలిపోయిన జాదవ్ ప్రేమ్సింగ్ గారికి తక్షణ సహాయం కింద రూ. 30 వేలు అందజేత**

**బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ**

**బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్**





అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ నెరడిగొండ మండలంలోని బొరిగామ గ్రామంలో ప్రమాదవశాత్తుగా జరిగిన అగ్ని ప్రమాద స్థలాన్ని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. జరిగిన అగ్ని ప్రమాదంలో నాలుగు ఇండ్లు, మూడు పశువుల పాకలు కాలిపోవడం బాధాకరమని తప్పకుండా ఇండ్లు కోల్పోయిన ప్రతీ ఒక్కరికీ త్వరలోనే ఇండ్లు మంజూరు చేసే బాధ్యత తీసుకుంటానని అన్నారు. ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రభుత్వం తరఫున అందరికీ న్యాయం జరిగేలా కృషి చేస్తానన్నారు. ఇండ్లు పూర్తిగా దగ్ధమైన జాదవ్ ప్రేమ్సింగ్ గారికి వ్యక్తిగతంగా రూ. 30 వేలు తక్షణ సహాయం అందజేశారు. అదేవిధంగా బాధితులకు నిత్యావసర సరుకులను అందించారు. వీరి వెంట అధికారులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నిధులు ఇవ్వడం లేదని సర్పంచ్ ల నిరసన...

భువనగిరి :అమృత్ తెలంగాణ: భువనగిరి లోని న్యూ వివేర కన్వెన్షన్ హాలులో 99రోజుల ప్రజా పాలన -- ప్రగతి నివేదిక "లో భాగంగా జిల్లాలోని సర్పంచులందరికీ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి విచ్చేసిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ని అడ్డుకొని సర్పంచులు అడ్డుకొని నీరసన వ్యక్తం చేశారు ఎమ్మెల్యే సర్పంచులకు సమాధానం చెప్పలేక కార్యక్రమం మధ్యలోనే వెళ్లిపోయారని ఆరోపించారు. ఈ సందర్బంగా బి ఆర్ ఎస్ భువనగిరి సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు జక్క రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతు భువనగిరి ఎమ్మెల్యే కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు గెలిచిన గ్రామాలకు మాత్రమే విధులు కేటాయిస్తూ ప్రతిపక్ష పార్టీలు బలపరిచిన అభ్యర్థులు సర్పంచులుగా గెలిచిన గ్రామపంచాయతీలకు నిధులను కేటాయించకుండా పూర్తి పక్షపాత ధోరణితో ప్రవర్తిస్తూ రాజ్యాంగ బద్దంగా మాకు రావలిసిన నిధులను అడ్డుకుంటూ మా గ్రామాల అభివృద్ధికి సహకరించడం లేదని తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో వలిగొండ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షురాలు పడమటి



మమత, సర్పంచులు కాటిక జంగయ్య యాదవ్, శ్రీరామ్, శంకరయ్య, వెంకటేష్, నీలా శిరీష, నాగేల్లి గిరిజా, కేర్చిపల్లి గ్రామ సర్పంచ్ మద్దెల మంజుల, వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా జరిగేలా అధికారులు పనిచేయాలి...



భువనగిరి:అమృత్ తెలంగాణ: జిల్లాలో రబి లో సుమారు 4.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా ఉందని,రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ సాఫీగా జరిగేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు.

గురువారం మినీ మీటింగ్ హాల్ లో సివిల్ సప్లై మేనేజర్, సివిల్ సప్లై అధికారులు, అగ్రికల్చర్,కో -ఆపరేటివ్, మెప్మా అధికారులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నాలుగు లక్షల యాభై వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రానుందని అన్నారు.జిల్లాలో 330 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కేంద్రాల్లో గన్ని బ్యాగులు, టార్పాలిన్లు, మాయిచ్చర్ మిషన్లు, ప్యాడి క్లీనర్, తూకం పరికరాల వంటి అన్ని సదుపాయాలు ముందుగానే సిద్ధంగా ఉంచాలన్నారు. గన్ని బ్యాగుల కొరత, రవాణా సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, మిల్లులకు ధాన్యం తరలించిన వెంటనే దిగుమతి చేసుకునేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

వేసవికాలం నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల్లో త్రాగునీరు,టెంట్లు, కుండల్లో చల్లటి మంచినీరు, నీడ ఏర్పాట్లు తప్పనిసరిగా చేయాలన్నారు.ప్రతి రోజు కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం వివరాలను ట్రక్ షీట్ లో నమోదు చేసి రికార్డులు నిర్వహించాలని ఆదేశించారు. అన్ని కొనుగోలు కేంద్రాల్లో రైతులకు

ఎలాంటి ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా కొనుగోలు నిర్వహించాలని ఆయన అధికారులకు సూచించారు. తదుపరి ఖరీఫ్ 2025-26 సి ఎం ఆర్ బియ్యం డెలివరీ పూర్తి చేయాలని పౌరసరఫరాల అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమం లో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి,సివిల్ సప్లై డిఎం హరికృష్ణ, సివిల్ సప్లై రోజారాణి , వ్యవసాయ అధికారి రమణారెడ్డి, ట్రాన్స్పోర్ట్ అధికారి సాయి కృష్ణ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# బస్వాపురం ప్రాజెక్టులో భూములు, ఇండ్లు కోల్పోయిన వారికి నష్టపరిహారం చెల్లించాలి

భువనగిరి :అమృత్ తెలంగాణ: బస్వాపురం ప్రాజెక్టులో భూములు కోల్పోయిన రైతులకు, ఇండ్లు కోల్పోతున్న ప్రజలకు పూర్తిస్థాయి నష్టపరిహారం వెంటనే చెల్లించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం రాత్రి భువనగిరి మండల పరిధిలోని బస్వాపురం గ్రామంలో సీపీఐ(ఎం) శాఖ సమావేశం నరాల చంద్రయ్య అధ్యక్షతన జరగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నర్సింహ హాజరై, మాట్లాడారు. తమ భూములను, వందలాది సంవత్సరాలుగా ఒక గ్రామంలో గూడును ఏర్పాటు చేసుకుని జీవిస్తున్న ప్రజలు ఇతరుల అవసరాల కోసం, సాగునీరు కోసం సర్వం కోల్పోతూ ప్రాజెక్టు నిర్మాణానికి సర్వము అర్పించిన నేటికీ ప్రభుత్వం పూర్తిస్థాయిలో నష్టపరిహారం ఇవ్వకపోవడం సిగ్గుచేటని అన్నారు. బస్వాపురం ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి 20 సంవత్సరాలు గడుస్తున్న నిర్వాసితులకు నష్టపరిహారం, పునరావాసం అందించుటలో మాత్రం పాలకులు పూర్తిగా విఫలమైనారని విమర్శించారు.


# డ్రాగన్ బ్యూటీ క్రేజ్ తగ్గట్టుగానే..!



ఇప్పటికే తెలుగు, తమిళ్ లో వరుస ఆఫర్లు అందుకుంటుంది కయదు. అనుదీప్ కెవి, విశ్వక్ సేన్ కాంబినేషన్ లో వస్తున్న సినిమాలో అమ్మడు లక్కీ ఛాన్స్ అందుకుంది. ఎన్ని సినిమాలు చేశామన్నది కాదు ఎప్పుడు పాపులర్ అయ్యామన్నది ముఖ్యం అన్నట్టుగా ఇండస్ట్రీకి వచ్చి ఎన్నాళ్లయ్యింది అన్నది కాదు. ఎప్పుడు క్రేజ్ తెచ్చుకున్నాం అన్నది హీరోయిన్స్ కి లెక్క ఉంటుంది. అలా చేస్తున్న సినిమాలతో సినిమా సినిమాకు తమ రేంజ్ పెంచుకునే వారిలో చాలామంది భామలు ఉండగా వారిలో కొత్తగా డ్రాగన్ బ్యూటీ కయదు లోహర్ చేరింది. ప్రదీప్ రంగనాథన్ తో డ్రాగన్ సినిమాలో అమ్మడు నటించగా ఆ సినిమాతో సూపర్ పాపులారిటీ తెచ్చుకుంది. ఐతే ఈ సినిమాలో ఆమె పర్ఫార్మెన్స్ కి అదిరిపోయే మార్కులు పడ్డాయి. డ్రాగన్ ముందు వరకు కయదు రేంజ్ వేరు. ఆ సినిమా రిలీజ్ అయ్యాక కయదు లెవెల్ మారిపోయింది. డ్రాగన్ హిట్ తో యూత్ లో కయదుకి సూపర్ ఫాలోయింగ్ ఏర్పడింది. ఐతే డ్రాగన్ బ్యూటీ తన పాపులారిటీకి తగినట్టుగానే ప్లానింగ్ చేస్తుంది. ఇప్పటికే తెలుగు, తమిళ్ లో వరుస ఆఫర్లు అందుకుంటుంది కయదు. అనుదీప్ కెవి, విశ్వక్ సేన్ కాంబినేషన్ లో వస్తున్న సినిమాలో అమ్మడు లక్కీ ఛాన్స్ అందుకుంది. జాతిరత్నాలు సినిమా డైరెక్టర్, మాస్ కా దాస్ విశ్వక్ సేన్ హీరో కాబట్టి ఈ సినిమా తప్పనిసరిగా కయదుకి మంచి హిట్ ఇస్తుందని నమ్ముతున్నారు. ఇదిలాఉంటే అమ్మడు సోషల్ మీడియా లో కూడా సందడి చేస్తుంది. ఆడియన్స్ లో తనకు వచ్చిన ఈ ఐడెంటిటీని మరింత పెంచుకునేలా చేస్తుంది కయదు లోహార్. అమ్మడు ఇలా ఫోటో షేర్ చేస్తే చాలు అలా వైరల్ అయిపోతున్నాయి. ముఖ్యంగా తెలుగు ఆడియన్స్ అయితే కయదు అంటే చాలా క్రేజీగా ఉన్నారు. ఆల్రెడీ కయదు టాలెంట్ చూసే శ్రీవిష్ణు అల్లూరి సినిమాకు ఆమెకు తీసుకున్నాడు. కానీ ఆ సినిమా వర్క్ అవుట్ కాకపోవడంతో ఆమెను ఎవరు పట్టించుకోలేదు. డ్రాగన్ సినిమా సక్సెస్ తర్వాత శ్రీవిష్ణు అల్లూరి సినిమా వీడియోస్ ట్రెండ్ అయ్యాయంటే కయదుకి తెలుగులో ఉన్న ఫాలోయింగ్ ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు. ఐతే పాపులారిటీ అందరికీ వస్తుంది కానీ దాన్ని సక్సెస్ ఫుల్ కెరీర్ గా మలచుకోవడంలోనే కథానాయికల క్లవర్ నెస్ ఆధారపడి ఉంటుంది. అందుకే కయదు కూడా మంచి ప్లానింగ్ తోనే సినిమాలు చేస్తున్నట్టు తెలుస్తుంది. మరి తెలుగులో అమ్మడికి వచ్చిన ఈ క్రేజ్ తో స్టార్ హీరోయిన్ రేంజ్ కి వెళ్లేలా తన సినిమాల సెలక్షన్ ఉంటుందా లేదా అన్నది చూడాలి.

# రంభ ఊర్వశి మేనక చేతులెత్తేస్తారు!

నోరా సోషల్ మీడియాల్లో బోల్డ్ ఫోటోషూట్లతోను పాపులరైంది. ఈ బ్యూటీ తాజా ఫోటోషూట్ నెవ్వర్ బిఫోర్ అంటూ కితాబిచ్చేస్తోంది యూత్. స్వర్గంలోరంభ- ఊర్వశి- మేనక లను కొట్టే అందగత్తెలున్నారా? ఇంద్రుని కుమార్తెల అందచందాల సమ్మోహనానికి గురి కాని మగాడున్నాడా? .. కానీ ఇప్పుడు ఆ అభిప్రాయం మార్చుకుంటారు. ఇదిగో ఇక్కడ ఆ ముగ్గురిని తలదన్నే అప్సరస ప్రత్యక్షమైంది. ఒకే ఒక్క లుక్కు చాలు.. అల్ట్రా బ్యూటీ ముందు పోటీపడలేక రంభ ఊర్వశి మేనక చేతులెత్తేస్తారు. పోటీ నుంచి నిరభ్యంతరంగా తప్పుకుంటారు. భారతీయ సినీపరిశ్రమలో దశాబ్ద కాలంగా హవా సాగిస్తున్న మొరాకో బ్యూటీ నోరా ఫతేహి దేవతా సుందరి రూపంతో కుర్రకారు గుండెల్లో నిదురిస్తోంది. మతి చెడే అందంతో కవ్వించడంలోనే కాదు.. అద్భుతమైన డ్యాన్సింగ్ ప్రతిభతో హృదయాలను



గెలుచుకుంది. నోరా సోషల్ మీడియాల్లో బోల్డ్ ఫోటోషూట్లతోను పాపులరైంది. ఈ బ్యూటీ తాజా ఫోటోషూట్ నెవ్వర్ బిఫోర్ అంటూ కితాబిచ్చేస్తోంది యూత్. ప్రఖ్యాత బ్రైడ్స్ టుడే కవర్ పేజీ కోసం నోరా ఫోజులు గుబులు రేకెత్తిస్తున్నాయి. ఈ భామ వైట్ అండ్ బ్లాక్ డిజైనర్ డ్రెస్ లో ఎంతో అందంగా కనిపిస్తోంది. ముఖ్యంగా ఆ నుదుటిన పాపిడిబొట్టు.. నల్లని కాటుక కళ్లు.. మెడలో వెండి హారం.. చూడగానే భారతీయ ట్రెడిషన్ ని ఎలివేట్ చేస్తుంటే, జడలో పది మూరల మల్ల చెండు సువాసనలు కుర్రకారును మత్తులోకి దించుతోంది. కెరీర్ మ్యాటర్ కి వస్తే...లారెన్స్ మాస్టార్ కాంచన చిత్రంలో నోరా ఫతేహి ఓ కీలక పాత్రలో నటిస్తోంది. ఈ సినిమా తాజా అప్ డేట్ తెలియాల్సి ఉంది. మరోవైపు రియాలిటీ షోల జడ్జిగాను నోరా పాపులరైంది.

# కిల్లింగ్ లుక్స్‌తో మిల్కీ బ్యూటీ

ఈమె చేసిన ఐటెం సాంగ్స్‌కి మంచి స్పందన వచ్చిన నేపథ్యంలో ముందు ముందు మరిన్ని చేసే అవకాశాలు ఉన్నాయి. మిల్కీ బ్యూటీ తమన్నా ఇండస్ట్రీలో అడుగు పెట్టి రెండు దశాబ్దాలు కావస్తుంది. 2005లో శ్రీ సినిమాతో టాలీవుడ్ ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించడంతో పాటు ఎన్నో ప్రత్యేక పాటల్లోనూ నటించిన విషయం తెల్సిందే. హీరోయిన్‌గా మిల్కీ బ్యూటీ ఈమధ్య కాస్త స్లో అయినప్పటికీ సోషల్ మీడియాలో మాత్రం క్రేజ్ ఏమాత్రం తగ్గలేదు. ఈమె ఇప్పటికీ వరుసగా సినిమాలు చేయడంతో పాటు వెబ్ సిరీస్‌ల్లో నటించడంతో పాటు మ్యూజిక్ వీడియోలను సైతం వదలడం లేదు. ఈమె చేసిన ఐటెం సాంగ్స్‌కి మంచి స్పందన వచ్చిన నేపథ్యంలో ముందు ముందు మరిన్ని చేసే అవకాశాలు ఉన్నాయి. సినిమాలు, వెబ్ సిరీస్‌లు ఇలా అన్ని చోట్ల తన ప్రతిభను చూపిస్తూ తమన్నా ప్రేక్షకులకు వినోదాన్ని పంచుతూనే ఉంది. ఆకట్టుకునే అందంతో పాటు మంచి ఫిజిక్‌తో సినిమాల్లో నటించడం ద్వారా ప్రేక్షకులకు వినోదాన్ని పంచుతూ వస్తుంది. స్కిన్ షో చేసిన పాత్రలతోనే కాకుండా నటనకు ఆస్కారం ఉన్న పాత్రల్లోనూ నటించడం ద్వారా తమన్నాకు మంచి గుర్తింపు దక్కింది. ప్రస్తుతం ఈమె ఓదెల 2 సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అవుతోంది. ఆ సినిమాలో లేడీ అఘోరి పాత్రలో నటించడం ద్వారా సర్‌ప్రైజ్ చేయబోతుంది. అఘోరి పాత్రలో నటించేందుకు తమన్నా ఎలా ఒప్పుకుందంటూ కొందరు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.



సినిమాలతో ఎంత బిజీగా ఉన్నప్పటికీ ఇలాంటి ఫోటో షూట్స్‌తో తమన్నా సోషల్ మీడియాలో సందడి చేస్తూనే ఉంటుంది. ఈసారి మిల్కీ బ్యూటీ కవ్వించే చూపులతో చంపేస్తోంది. వయసు పెరిగినా కొద్ది తమన్నా మరింత అందంగా కనిపిస్తుందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

**అమృత్ తెలంగాణ సినిమా వార్తలు**

# సారీలో సెగలు పుట్టిస్తోన్న షామా సికిందర్!



బాలీవుడ్ టెంప్టింగ్ సంచలనం షామా సింకిందర్ హాట్ షో గురించి చెప్పాల్సిన పనిలేదు. నిక్కరేసినా..బికిని వేసినా..అందమైన చీర కట్టినా తనదైన మార్క్ ఎలివేషన్ తప్పనిసరి. చేతిలో సినిమాలు లేకపోయినా నెట్టింట క్రేజీ బ్యూటీగా వెలిగిపోతుందంటే? తనలో ఆ గ్లామర్ సీక్రెట్ అన్నదే కారణం. అందాల భామల్లో షామా షో మరింత ప్రత్యేకం. తనలో ఆ క్వాలిటీనే మిగతా భాలల నుంచి వేరు చేస్తుంది. యువత సహా పండు ముసలి వరకూ షామా హాట్ షోకి ఫ్లాట్ అయిపోవాల్సిందే. తాజాగా అమ్మడు మరోసారి సంప్రదాయ చీరకట్టులోనే చుక్కలు చూపిస్తుంది. ఇదిగో ఇక్కడిలా గులాబీ వర్ణం పువ్వుల డిజైన్ చీర మ్యాచింగ్ రవిక ధరించి వావ్ అనిపిపస్తుంది. చీరందమంతా షామా అందాల్లోనే దాగి ఉందా? అని ఆశ్చర్యం తప్పదు. సిగ్గులొలకబోస్తూ రెండు కళ్లు మూసుకుని పెదాలపై నవ్వుతో కుర్రాళ్లని అలా తొంగి చూసేలా చేయడం లేదు! ఒక ఫోటోలో అమ్మడి చెవులీలు హైలైట్ అని చెప్పాలి. డిజైన్ దిద్దులు అమ్మడి అందాన్ని మరింత ఫోకస్ చేస్తున్నాయి. ఇవన్నీ ఒక ఎత్తైతే షామాలో సిసలైన అందాలు మరో ఎత్తుగా నిలుస్తున్నాయి. పైటలా సైడేసి అందాలు విందు చేసేసింది. షోల్డర్ లెస్ బ్లౌజ్ లో షామా ఎద అందాలు ఓ రేంజ్ లో మంటలు పుట్టిస్తున్నాయి.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com